**పొగాకు బోర్డు : గుంటూరు**

(భారత ప్రభుత్వము, వాణిజ్య మంత్రిత్వ శాఖ, )

ఐ.యస్.ఓ. 9001:2008 గుర్తింపు పొందిన సంస్థ

పి.బి.నెం.322, శ్రీనివాసరావుతోట, జి.టి.రోడ్, గుంటూరు - 522004

ఫోన్ నెం.0863-2358399, ఫ్యాక్స్: 0863-2354232


భారత ప్రభుత్వము ప్రవేశ పెట్టిన డిజిటల్ ఇండియా ప్రణాళిక ప్రకారము, పొగాకు బోర్డు పొగాకు వర్తకాన్ని పారదర్శకంగా మరియు సమీకృత సేవలను అందించడానికి, 2015 నుండి దరఖాస్తులను ఇ-ఫైలింగ్ ద్వారా దాఖలు చేసే వ్యవస్థను అమలు చేయడం జరిగినది. పొగాకు బోర్డు పోర్టల్ (www.tobaccoboard.in) ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా దరఖాస్తు చేయుటకు మరియు దాని స్థితిని తెలుసుకొనుట మొదలైన సేవలు అందిస్తుంది. 2016వ సంవత్సరము నుండి పొగాకు వ్యాపారస్థులు పొగాకు బోర్డులో కొత్త రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్ పొందుటకు ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా దరఖాస్తు చేసుకొనుట తప్పనిసరి. కావున దరఖాస్తులు నేరుగా పొగాకు బోర్డుకు పంపిన తిరస్కరించబడును.

<u>క్రొత్త రిజిస్ట్రేషన్ :</u> వర్జీనియా పొగాకు ప్రాసెసర్ లేదా తయారీదారు, పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల ఎగుమతిదారు, లేదా పొగాకు ప్యాకర్ లేదా డీలర్‌గా లేదా వర్జీనియా పొగాకును కమర్షియల్ గ్రేడింగు చేసే కంపెనీలు (కమర్షియల్ గ్రేడర్‌గా) 2017 వ సంవత్సరమునకు క్రొత్త రిజిస్ట్రేషన్ కొరకు-

పొగాకు బోర్డు (సవరణ) నిబంధన 1988 లోని 34డి, 34 హెచ్ మరియు 35 లోని ఉప నిబంధన (1) క్రింద, అవసరమైన విధముగా 2017వ సంవత్సరమునకు వర్జీనియా పొగాకు ప్రాసెసర్ లేదా తయారీదారు లేదా పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల ఎగుమతి దారు లేదా పొగాకు ప్యాకర్ లేదా డీలరు లేదా కమర్షియల్ గ్రేడర్స్ (వర్జీనియా పొగాకును ఇతరులకు వ్యాపార పద్ధతిపై గ్రేడింగ్ చేసే వ్యక్తులు మరియు కంపెనీలు) పొగాకు బోర్డులో రిజిస్ట్రేషన్ నిమిత్తము దరఖాస్తులు ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా పొగాకు బోర్డునకు ది.01-11-2016 లోగా చేసుకొనవలెను.

<u>రెన్యువల్:</u> వర్జీనియా పొగాకు ప్రాసెసర్ లేదా తయారీదారు పొగాకు లేదా పొగాకు ఉత్పత్తులు ఎగుమతిదారు లేదా పొగాకు ప్యాకర్ లేదా డీలర్ లేదా కమర్షియల్ గ్రేడర్ గా 2017వ సంవత్సరమునకు రిజిస్ట్రేషన్ రెన్యువల్ కొరకు-

పొగాకు బోర్డు (సవరణ) నిబంధనలు 1988, 34 డి మరియు 35 లోని ఉపనిబంధనలు (2) (బి) మరియు నిబంధన 34 హెచ్‌లోని ఉప నిబంధన (2) క్రింద, అవసరమైన విధముగా వర్జీనియా పొగాకు ప్రాసెసర్ లేదా తయారీదారు, పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల ఎగుమతిదారు, పొగాకులో ప్యాకర్ లేదా కమర్షియల్ గ్రేడర్ లేదా డీలరు రిజిస్ట్రేషన్ అయినవారందరు 2017వ సంవత్సరమునకు పొగాకుబోర్డులో రిజిస్ట్రేషన్ రెన్యువల్ నిమిత్తము దరఖాస్తులు ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా పొగాకుబోర్డునకు ది.30-11-2016 లోగా చేసుకొనవలెను.

## సొలేన్ సాల్ నూనె తయారీ/ ఎఫ్.సి.వి. తుక్కు, తునకల క్రయ విక్రయాలు:

పొగాకుబోర్డులో, పొగాకు ఉత్పత్తుల తయారీ లైసెన్సు మరియు ఎగుమతి లైసెన్సు (రిజిస్ట్రేషన్) లేకుండా 'సొలేన్‌సాల్' నూనెను తయారు చేయడం లేదా ఎగుమతి చేయడం మరియు 'డీలర్'గా లైసెన్సు లేకుండా ఎఫ్.సి.వి. తుక్కు, తునకల క్రయ విక్రయాలు సాగించడం బోర్డు చట్టం 1975 ప్రకారం విరుద్ధమగును. కనుక సంబంధిత వ్యక్తులపై పొగాకుబోర్డు చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని ఇందు మూలముగా తెలియచేయబడుచున్నది.

## సాధారణ నిబంధనలు:

1. పొగాకు వ్యాపారము ప్రారంభించ బోయే ముందు బోర్డులో రిజిస్ట్రేషన్ చేయించుకొనుట చట్టపరమైనది.
2. రిజిస్ట్రేషన్ నిమిత్తము దరఖాస్తులు చేసినంత మాత్రమున పొగాకు వ్యాపారము చేయుటకు ఎట్టి హక్కు సంక్రమించదు.
3. రిజిస్ట్రేషన్ ఫీజులు భారత ప్రభుత్వం అనుమతికి లోబడి పెంచడానికి అవకాశం ఉంది.
4. రిజిస్ట్రేషన్ ఫీజులు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారానే గుంటూరులో చెల్లించబడునట్లు మాత్రమే చెల్లించవలెను.
5. దరఖాస్తు దారులు ఆన్‌లైన్ వ్యవస్థలో వున్న నమూనా ప్రకారం "అంగీకార పత్రము" సంబంధిత వ్యక్తుల సంతకముతో దాఖలు చేయవలెను.
6. దరఖాస్తులు ఇ- ఫైలింగ్ ద్వారా దాఖలు చేయకుండా నేరుగా పొగాకుబోర్డు, హెడ్ ఆఫీసుకు దాఖలు చేసిన తిరస్కరించబడును మరియు గడువు తేదీ తర్వాత అందుకున్న దరఖాస్తులు 2017వ సంవత్సరం నమోదు విధానం ప్రకారం పరిశీలించబడును.

2017 వ సంవత్సరమునకు పొగాకు బోర్డులో క్రొత్త రిజిస్ట్రేషన్ మరియు రిజస్ట్రేషన్ రెన్యువల్ నిమిత్తము దరఖాస్తుదారులు తప్పనిసరిగా బోర్డు అమలు చేసిన ఆన్‌లైన్ వ్యవస్థ (వెబ్‌సైట్ www.tobaccoboard.in) ద్వారా మాత్రమే నిర్ణీత గడువులోగా చేసుకొనవలెను. ఈ విషయంలో అవసరమైతే దరఖాస్తుదారులు పొగాకుబోర్డు టెలిఫోన్ నెం.0863-2358399 (Extn.221) ద్వారా సంప్రదించవచ్చును.

(సి.యస్.యస్. పట్నాయక్)
కార్యదర్శి

స్థలము: గుంటూరు
తేది: